తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
05 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :



# జలమయం..

- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారీ వర్షం
- సరిగా లేని డ్రెయినేజీ లు-ఇండ్లు, దుకాణాల్లో కి వర్షం, మురుగు నీరు
- రియల్టర్ల దెబ్బకు, అధికారుల నిర్లక్ష్యంతో జలమయమైన రహదారులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నాగర్ కర్నూల్,అక్టోబర్ 4(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి వీధులన్నీ జల మయమయ్యాయి. బస్టాండు కూడలి, అంబేద్కర్ చౌరస్తా, రాం నగర్ కాలనీ, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, ఉయ్యాల వాడ, మోడ్రన్ బిఎడ్ కళాశాల ముందు మహబూబ్ నగర్ రోడ్ దగ్గర వరద ప్రవాహం వల్ల ప్రయాణికులు నానా తంటాలు పడ్డారు. డ్రెనేజీలు సరిగా లేకపోవడం వల్ల చిన్న చిన్న కాలనీలలో ఇండ్లలోకి, దుకాణాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా కేంద్రంతో పాటు పరిసర మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో గల కుంట కట్టలను రియాల్టర్లు ధ్వంసం చేసి ప్లాట్లుగా మార్చడంతో రోడ్లపైనే వర్షపు నీరు మురుగునీరు ప్రవహిస్తోంది. ఉయ్యాలవాడ శివారులోని సుమారు మూడు కుంటలు రియాల్టర్ల దెబ్బకు కనుమరుగయ్యాయి. దీనికి తోడు సహజ సిద్ధంగా కుంటల లోకి వర్షపు నీరు చేరాల్సిన కాలువలను సైతం ధ్వంసం చేసి అక్రమ ంగా నిర్మాణాలు చేపట్టారు. అదేవిధంగా కుంటల అలుగులను ధ్వంసం చేసి ఆ కాలువలను సైతం పూడ్చి వేసి ప్లాట్లుగా మార్చారు. గీతాంజలి జూనియర్ కళాశాల వెనుక భాగంలోని కుంటతోపాటు పాత ఆర్టిఓ కార్యాలయం వద్ద ఉన్న కుంట సైతం ధ్వంసం చేసి ప్లాట్లు మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ పరిసర ప్రాంతాలలో సైతం గతంలో ఉన్న కుంటలు కుంటలకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ నక్షలో ఉన్న కుంటలు కాలువలు సైతం ధ్వంసం చేసి నిర్మాణాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు పంట పొలాలు ఇళ్ల మధ్య నిలవడమే కాకుండా ప్రధాన రహదారులు అన్నీ జలమ యంగా మారుతున్నాయి. సహజ సిద్ధంగా ఉన్న కాలువలను కాపాడా ల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే ఈ విధ్వంసం జరుగుతుందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నెల్లికొండ గ్రామంలోని కుంటను కొందరు రియాల్టర్లు స్వార్థంతో కబ్జాలకు పాల్పడి ప్లాట్లుగా మార్చినా అధికార యంత్రాంగం పట్టిం చుకోక పోవడంలో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్ర మార్కులు అంతటితో ఆగకుండా కుంటలో నీరు నిలవకుండా కట్టను ధ్వంసం చేసి మార్కెట్ యార్డ్ ముందు భాగం నుంచి నీరు పోయే విధంగా గండి కొట్టడం వల్ల నెల్లికొండ చౌరస్తా రోడ్డుకు ఇరువైపులా చెరువు లను తలపించే విధంగా నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు మిగతా 3లో..

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు


**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో నవంబర్ 4 జనంసాక్షి**
బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలిం చడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికా రులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివా హాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో మిగతా 3లో..

# పిడుగుపాటుకు 3 పాడి ఆవులు మృతి

**వెల్దండ అక్టోబర్ 04 ( జనంసాక్షి) :**



వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గుమ్మకొండ లింగమయ్యకు చెందిన మూడు ఆవులు మృతి చెందినట్లు తెలిపారు... వివరాలు ఇలా ఉన్నాయి రైతు సోమవారం సాయంత్రం పాలు పిండుకొని ఆవులను షెడ్డులో కట్టి ఇంటికి వెళ్ళాడు. మంగళవారం ఉదయం పాలు పిండడానికి వెళ్లి చూడగా మూడు ఆవులు విగతా జీవిగా పడి ఉండడం చూసి రైతు రోధిస్తున్నాడు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకి పిడుగు పాటుతో మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. ఆవులపై ఆధారపడి జీవనం కొనసా గిస్తున్నామని ఒకేసారి మూడు ఆవులు మరణించడంతో కుటుంబ పరిస్థితి ఇబ్బందిగా మారిందని రైతు లింగమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన మూడు ఆవుల విలువ సుమారు 2 లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు.

# తై బజార్ వసూళ్లలో పంచాయతీ సిబ్బంది చేతివాటం

**దుంపలకుంట మార్కెట్లో దుకాణం దారుల నుండి అందిన కాడికి దోచుకుంటున్న గ్రామపంచాయతీ సిబ్బంది**





**మెదక్, నవంబర్ 4 (జనం సాక్షి):**
గ్రామపంచాయతీలపై మండల పంచాయతీ అధికారి పర్యవేక్షణ కరువైంది. పంచాయతీ కార్య దర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ఇష్ట రాజ్యాంగ వ్యవహ రిస్తున్నారు. ఇందుకు నిదర్శనం మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం దుంపలకుంట మార్కెట్లో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు తై బజార్ వసూళ్లలో చేతి వాటం ప్రదర్శిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దుంపలకుంట చౌరస్తాలో ప్రతి మంగళవారం వారాంతపు సంత జరుగు తుంది. ఈ సంతకు సంబ ంధించి గత మార్చి నెలలో తై బజార్ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన జోగయ్య మిగతా 3లో..

# రోగులకు వైద్య సేవలపై ఆరాతీసిన డిఎంహెచ్‌వో

**- కొల్చారం ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**

**మెదక్, నవంబర్ 4 (జనం సాక్షి) :** మండల కేంద్రం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖా ధికారి డాక్టర్ శ్రీరామ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందించే వైద్య సేవలపై ఆరాతీశారు. అనంతరం ఆస్పత్రిలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున్న రోగులు, వారికి అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉద్యోగుల హాజరును పరిశీలించి, పీహెచ్‌సీలోని అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహిం చాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల న్నారు. కాలం చెల్లిన మందులను ప్రత్యేక ప్రదేశంలో మాత్రమే ఖననం చేయాలని, పాము, కుక్కకాటు వ్యాక్సిన్‌లు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని సిబ్బందికి డీఎంహెచ్‌వో సూచించారు. ఆయన వెంట కొల్చారం వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఫార్మసి స్ట్ సరిత ఉన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన తల్పునూర్ విద్యార్థిని

**రేవల్లి, నవంబర్ 04 (జనంసాక్షి)**



రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తల్పునూర్ గ్రామానికి చెందిన విద్యార్థి పావని తండ్రి కాళ్ల నారాయణ, కబడ్డీ పోటీలలో ప్రతిభ చాటి, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పావనిని అభినందించారు. చదువుతోపాటు ఆటలలో కూడా విద్యార్థులు ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామ విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కేటి దొడ్డి ఎస్ఐని సన్మానించిన బిజెపి నాయకులు



**గట్టు, నవంబర్ 4 (జనం సాక్షి)**

కేటి దొడ్డి మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులును కేటి దొడ్డి మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై పి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని శాంతిభద్రతలకు అందరూ సహకరించాలని, ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవరైనా అనుమానస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి, శ్రీపాద రెడ్డి. బిజెపి పార్టీసీనియర్ నాయకులు హన్మి రెడ్డి,భీమ్రెడ్డి,మైలగడ్డ రాములు,సూర్య కాంత రెడ్డి,దేవేందర్ రెడ్డి ముంగిలి వీరేష్, ఉమిత్యల పెద్ద కరెప్ప, చిన్న కరెప్పా,కొండన్న, జమ్మన్న, తిమ్మప్ప కేటిదోడ్డివీరేష్ ,రఘు, ,రంగాపురం కృష్ణా, వచ్చా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదలకు ఆస్కారం : ఎస్ఐ

**పాపన్నపేట, నవంబర్ 4 (జనంసాక్షి) :**

రహదారులపై ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్లాపూర్ గ్రామ రైతులతో మాట్లాడారు. రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక వాహన ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా వేరే చోట ధాన్యాన్ని ఆరబెట్టాలని, ఈ విషయం పట్ల రైతులు సహకరించాలన్నారు.



# పూటకో నిబంధన..

- రైతులతో సిసిఐ చెలగాటం
- ఏఎంసి మాజీ చైర్మన్ బండి వేణు



**నారాయణపేట నవంబర్ 4(జనం సాక్షి):** పత్తి కొనుగోలు విషయంలో సిసిఐ పూటకో ఒక నిర్ణయం తీసుకుంటూ రైతులతో చెలగాటం ఆడుతున్నదాని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బండి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఒకపక్క అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు సిసిఐ కఠిన నిబంధనలు విధించడం చూస్తూ ఉంటే రైతులు జీవితాలతో చెలగాటలాడుతూ సీసీఐ నిబ ంధనలు పత్తి రైతుల ఒక్కొక్కసారి ఒక్కొక్క విధానాన్ని ప్రకటిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. మొదట ఎకరానికి 12 క్వింటాళ్ల పరిమితి, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్లతోనే ఇబ్బందులు పడుతుంటే ఉన్నట్టుండి నిన్న సోమవారం నుండి ఎకరానికి 7 క్వింటాల పరిమితి, తేమశాతం 8-12 పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎడతెరిపి లేని వర్షాలతో తేమశాతం పెరగడంతో సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు.

తద్వారా కనీస మద్దతు ధర కూడా నోచుకోలేనీ పరిస్థితి నెలకొం దని అన్నారు. ఇప్పటికే ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఆగమాగం అవుతు ంటే పుండు మీద కారం చల్లినట్టు జిన్నింగ్ మిల్లర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 6 నుంచి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లు ప్రకటిం చడం చూస్తూ ఉంటే రైతులకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. రైతుకు న్యాయం చేసేందుకు తడిసిన పత్తి మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుని ఆదుకోవాలని కోరారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
- సూర్యాపేటలో సందడి చేసిన జబర్దస్త్ ఫేమ్ అనసూయ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన వస్తు సేవలను అందించి వారి మన్ననలు పొందాలని సూర్యా పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మణిముఖుర జ్యువెలర్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా సాయి సంతోషి జ్యువెలర్స్ ద్వారా వినియోగదారుల మన్ననలు పొంది నూతనంగా ప్రారంభించిన మణిముఖుర జ్యువెలర్స్ తో తమ వ్యాపార అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు. అనంతరం సినీనటి, జబర్దస్త్ ఫేమ్ అనసూయ జ్యోతి ప్రజ్వలన చేశారు. పట్టణ ప్రజలు, అభి మానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షాప్‌లోని నగలను పరిశీలించిన అనంతరం అనసూయ మాట్లాడుతూ నాణ్యమైన సేవలను వినియోగదా రులకు అందించి వారి మనసులను గెలుచుకోవాలని అన్నారు. నమ్మకంతోనే వ్యాపారాలు ముందుకు సాగుతాయని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో జ్యువెలర్స్ షాప్‌ను ఏర్పాటు చేసిన తెడ్ల కిషోర్,ఉమా మహేశ్వరి,సాయి కిరణ్, చాందిని, సుహాస్, సంతోషి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతమళ్ళ రమేష్, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న, జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్, ప్రధాన కార్యదర్శి సింహాద్రి యాదవ్, కోశాధికారి బుర్లే మధు, ముప్పారపు బాబురావు, ముప్పారపు నాగేశ్వర రావు, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, గుండా శ్రీధర్, బ్రహ్మదేవర సోమయ్య, కక్కిరేణి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



### భీంపోగు నరేంద్ర నివాసంలో తేనేటి విందులో

# కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మానవపాడు, నవంబర్ 4 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గ పరిధిలోని.. గ్రామంలో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా క్యాతూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బీం పోగు నరేంద్ర నివాస గృహంలో తేనేటి విందుకు హాజరైన అలంపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా భీం పోగు నరేంద్ర గతంలో కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించడం జరిగిం దని ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది అన్నారు.

ఈ తేనేటి విందులో మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, మాజీ ఎంపిటిసి జ్యోతి ధనుం జయ్, బైరాపురం రమణ, చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పుల్లూరు శ్రీకాంత్, ఉట్కూరు నర్సన్ గౌడ్, పి రవి, బి అంజి, పరుశురాం, ఈ విందు కార్యక్ర మంలో పాల్గొనడం జరిగిందని యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింపోగు నరేంద్ర తెలిపారు.

# ఆరోగ్య పరిస్థితుల ఆహార పద్ధతులను అలవాటు చేసుకోవాలి



### - జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్

**మాగనూరు నవంబర్ 4 (జనం సాక్షి)** ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల కారణంగా రోజు భుజించే ఆహార పద్ధతులను మార్చుకోవాలని జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ సూచి ంచారు, మంగళవారం మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం కాపాడుట కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని సూచించారు. ప్రతిరోజు యోగ వ్యాయామం అలవాటు చేసుకోవాలని అన్నారు. వివిధ వైద్య అధికారులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 04 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో షేక్‌పేట్ డివిజన్ ప్రాంతంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి, జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకొని మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన, మన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర రూపురేఖలను మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జనగామ జిల్లా మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మంజె మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గంగాం నర్సా రెడ్డి, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, బుచ్చి రెడ్డి, లక్ష్మీనారాయణ, సాయిలు , కొమ్ము రవి, మ్యక మల్లేశం, అందె నాని బాబు, శ్రీనివాస్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిబాబు గౌడ్, మెరుగు శ్రీనివాస్, చేర్యాల ప్యాక్ చైర్మన్ మెరుగు కృష్ణ, శ్రీనివాస్, ఉపేందర్, ప్రకాష్, రాజేష్, రాకేష్ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.





## రివార్డులు అందించిన జిల్లా ఎస్పీ

**మక్తల్, నవంబర్ 04 (జనంసాక్షి)**

జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరాపై గట్టి పర్యవేక్షణలో భాగంగా ఇటీవల గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన మక్తల్ సర్కిల్, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించి రివార్డులు అందజేశారు. మంగళవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ లు పురుషోత్తం, ఎస్ఎం. నవీద్, హెడ్ కానిస్టేబుల్ గోప్యనాయక్, పిసి లు రాఘవేందర్, రామస్వామి, అశోక్ కుమార్, శ్రీకాంత్, భాను లకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు జిల్లాలో పూర్తిగా అరికట్టడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీసులు కష్టపడి బాగా పని చేస్తే రివార్డులు అవే వస్తాయని ఆలాగే నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ప్రతి పోలీసు సభ్యుడు ప్రజల రక్షణకు కట్టుబడి ఉండి మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్‌లు ఉన్నారు.



## మైపాల్ రెడ్డి సేవలు విస్తృతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**తూప్రాన్ నవంబర్ 4 (జనం సాక్షి):** పేద విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన మైపాల్ రెడ్డి సేవలు మరింత విస్తృతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. రాష్ట్ర సర్పంచ్ లఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తల్లిదండ్రులైన లక్ష్మీ రాంరెడ్డి పేరున చిట్కుల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలము రామయపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్లేట్లు చేశారు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శశిభూషణ్ రెడ్డి మైనార్టీ నాయకులు జావేద్ పాషా రమేష్ పాండు మల్లేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత

**ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు**

**వనపర్తి బ్యూరో నవంబర్ 4 జనంసాక్షి**



ఖిల్లా ఘణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన రాజేష్ రెండు సంవత్సరాల కుమారుడు అభిదేవ్ చెవిటి, మూగ ఉన్నాడని గుర్తించారు. ఈ క్రమంలో బాలుడికి చికిత్స చేయించడం కోసం తమ ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదని మాకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూ బాలుడి కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. బాలుడి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సాధించిన ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి రూ.7 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ నేపద్యంలో మంజూరైన ఎల్ఓసిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కుటుంబా ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమ బిడ్డ ఆరోగ్య నిమిత్తం రూ. 7 లక్షల ఎల్ఓసినీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనాజిపేట మాజీ సర్పంచ్ సతీష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## తై బజార్ వసూళ్లలో పంచాయతీ సిబ్బంది చేతివాటం

1,20,000 కు తైబజార్‌ను దక్కించుకు న్నాడు. కాగా ఇప్పటివరకు గ్రామ పంచాయ తీకి రూ 60 వేల రూపాయలు చెల్లించాడు. అయినప్పటికీ గత రెండు వారాల క్రితం ఒక గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ తన సొంత ప్రయోజనాల కోసం పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తై బజార్ కాంట్రాక్టర్ బజార్ కాంట్రాక్టర్ జోగయ్యను తొలగించి పంచా యతీ మల్టీపర్పస్ వర్కర్లతో రెండు వారాలుగా తైబజార్ వాసులు చేస్తున్నారు. దీంతో సదరు మల్టీపర్పస్ వర్కర్ తన తోటి సిబ్బందితో కలిసి సిబ్బందితో కలిసి తై బజార్ వసూళ్లలో చేతివాటం ప్రదర్శిస్తున్నాడు. దుకాణందారుల నుండి అంజన్న కాడికి డబ్బులు వసూలు చేస్తూ రసీదులు ఇవ్వకుం డా తన జేబు నింపుకుంటున్నాడు. తై బజార్ వసూళ్లను పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి సిబ్బందికి రసీదు బుక్కు లను అప్పగించి వెళ్ళింది. దీంతో మల్టీపర్పస్ వర్కర్ల ఆగడాలకు అంతులేకుండా పోయింది.

**చర్యలు తీసుకుంటాం : పంచాయతీ కార్యదర్శి సౌజన్య**

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సౌజన్య వివరణ కోరగా తాను విచారణ జరిపి చర్య తీసుకోనున్నట్లు తెలిపారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

గత రెండేళ్లుగా ఒక్క బాల్యవివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మా యిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచి ందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుం డా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిట్లు .. సేకరణ

**పాపన్నపేట, నవంబర్ 4 (జనంసాక్షి) :**

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 30 వరకు డిపాజిట్ల సేకరణ నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ దీపక్ కుమార్ వెల్లడించారు. మాసఉత్సవాలలో భాగంగా పాపన్నపేటలో ఆయన మాట్లాడుతూ స్వర్ణానిధి డిపాజిట్ పథకం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా 444 రోజులకు గాను అత్యధిక శాతం 7.75 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ బ్యాంకులో లాకర్ తో పాటు గోల్డ్ లోన్ సౌకర్యం ఉందన్నారు.

## జలమయం..

రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సాక్షాత్తు నెల్లికొండ చౌరస్తా వద్ద కుంట ను ధ్వంసం చేసి అక్రమార్కులు మట్టిని నింపిన అధికా రులకు చీమకుట్టినట్లు కూడా లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ నీరు సైతం ఆ పరిసర ప్రాంతాలలో నిలువ ఉండడం వల్ల చెరువును తలపిస్తుంది. దీనికి తోడు బస్ డిపో సమీపంలోని బ్రిడ్జికి ఇరువైపులా సహజ సిద్ధంగా నీరు వెళ్లాల్సిన కాల్వలను పూడ్చివేసి వ్యాపారాలకు అనుకూలంగా మలుచుకోవడానికి మట్టి నింపడం వల్ల ప్రధాన రహదారిపై నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నారు. కొందరు అక్రమార్కులు అంతటితో ఆగకుండా తమ భూమి కంటే ముందు వరకు ఫెన్సింగ్ చేసుకొని నీరు వెళ్లకుండా మట్టినింపడం వల్ల రోడ్డుపై వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడుతు న్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికార యంత్రాంగం స్పందించి సహజసిద్ధమైన కాలువలను పునరుద్ధరించాలని అక్రమార్కులు కుంటలకు కొట్టిన గండ్లను పూడ్చి నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.అసలే వానకాలం కారణంగా ప్రజలకు విష జ్వరాలు సంభవించే అవకాశం ఉంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకొని నగర అభివృద్ధికి పాటుపడి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపా లిటీ అధికారులు చర్యలు తీసుకొని నాగర్ కర్నూల్ పట్టణంలో తిరిగి క్షేత్ర స్థాయిలో ఎక్కడ ఇబ్బందులు ఉన్నాయో గుర్తించి పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి మాజీ డైరెక్టర్ బచ్చు మురళి సాయం



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 04:** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన మంగలి తిరుపతి-రమ దంపతుల కుమార్తె వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని, సోషల్ మీడియాలో ప్రకటన చేయడంతో సమాచారం తెలుసుకొన్న చేర్యాల పట్టణ వాసి కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ బచ్చు మురళీ ఆడబిడ్డ పెళ్లికి అండగా అవసరంగా 50 కిలోల బియ్యం సహాయం చేయడంతో పాటు పెళ్లికి ఆర్థికంగా సహాయం చేస్తా అని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ.. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఈ ప్రాంత బిడ్డలుగా తోచిన సహాయం చేసి వారికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్ తోపాటు మరికొందరు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- పాక్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి



**శివ్వంపేట నవంబర్ 4 జనంసాక్షి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శివ్వంపేట సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగాయపల్లి, పెద్దగొట్టిముక్క, తాళ్లపల్లి తండా, అలాగే ఉమ్మడి మండల పరిధిలోని పోతారం గ్రామంలో శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ మధు యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఏవో లావణ్య, పాక్స్ డైరెక్టర్ బల్వంత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఇస్లాంపూర్ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి

- లింగమూర్తి ని అభినందించిన జిల్లా అధికారులు లయన్స్ లీడర్స్

**తూప్రాన్, నవంబర్, 4 (జనం సాక్షి):**
తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోని పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు వేసి, బోర్డ్, చార్టర్ బోర్డ్ వ్రాపియడం తోపాటు 4 ఆఫీస్ కుర్చీలను ఆ శాఖ అసిస్టెంట్ పశువైద్యాధికారి లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా 20వేల రూపాయలు జీతం డబ్బులు హెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాత పాడు బడిన భవనం ను కొత్త హంగులతో నూతన ఒరవడి తో తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి నీ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ తోపాటు లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320డి సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్తలు మంగళవారం పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించి లింగమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ లింగమూర్తి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాదురీ కృష్ణారెడ్డి, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుద్ధ భాగ్యరాజు, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, చేగుంట క్లబ్ శంభుని శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, సంజీవ్, రామచంద్రం, నాగరాజు, రవి, పశువైద్య సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు

### ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు



**కల్వకుర్తి నవంబర్ 04(జనం సాక్షి)**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు చెప్పారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026లో క్లబ్ ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంట ర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్ల స్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు తొలగించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 04:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలను వెంటనే తొలగించి పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతుల మనుగడకు అడ్డంకిగా తెచ్చిన ఆంక్షలను వెంటనే తీసివేయాలని ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ శివారులో గల మహేశ్వరి కాటన్ ఇండస్ట్రీస్‌లోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ రైతుల పత్తిని కొనుగోలు చేయడంలో అలసత్వం చేయాలనే దురుద్దేశంతో రైతులను ఇబ్బందులకు గురిచేయాలనే చెడు ఉద్దేశంతో అనేక నిబంధనలు పెట్టిందని, కపాస్ కిసాన్ అనే యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, తేమశాతం 10 లోపే ఉండాలని, ఎకరానికి 7 క్వింటాళ్ల వరకే పత్తి కొనుగోలు చేస్తామని నిబంధనలను తెచ్చి రైతులను బిజెపి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రభుత్వం ఆంక్షలు తొలగించకుండా మొండిగా వ్యవహరిస్తే రైతులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని, అర్థరహితమైన ఈ ఆంక్షలను తొలగించే వరకు తెలంగాణ రైతు సంఘం రైతులకు మద్దతుగా పోరాడుతూ పత్తి రైతులకు అండగా నిలుస్తూ నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, ఇర్రి ధర్మారెడ్డి, దొండకాయల సంపత్, అమరగొండ మల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

### రైతు వేదికలలో పనిచేయని వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు



**మెదక్, నవంబర్ 4 (జనం సాక్షి):**
రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అంది ంచాలన్న లక్ష్యంతో రైతు వేదికలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రతి మంగళవారం ఒక అంశంపై ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాస్త్రవేత్త లు, అధికారులు వివిధ అంశాలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహి స్తారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని మండల కేంద్రమైన కొల్చారం, పోతంశెట్టిపల్లి, రంగంపేట రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం మూలంగా కొల్చారం, పోతంశెట్టిపల్లి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు పనిచేయడం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో కొల్చారం, పోతం శెట్టిపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు పనిచేయలేదు. దీంతోపాటు మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, కొల్చారం ఏఈఓలు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. పెద్ద సంఖ్యలో రైతులను ఒక దగ్గరకు చేర్చి రైతులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు మళ్ళించడం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ఏర్పాటు చేసినప్పటికీ మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగా అవి పని చేయడం లేదని మండల వ్యవసాయ అధికారి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా దుమ్మా కొట్టడంతో ఆమె తన విధులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందో అర్థం అవుతుంది అని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల వ్యవసా య చర్యలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

**అందుబాటులో లేని వ్యవసాయ అధికారి:**
ఈ విషయమై కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారిని వివరణ కోరడానికి సంప్రదించగా కార్యాలయంలో, ఫోన్లో కూడా అందుబాటులో లేరు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కూచుకుల్ల




**నాగర్ కర్నూల్, నవంబర్ 4(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యూసుఫ్ గూడా, కృష్ణానగర్, రహమత్ నగర్, బోరబండ ఏరియాలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఎర్రగడ్డ డివిజన్లో సుల్తాన్ నగర్ ఫాతిమా నగర్ కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

నాగర్ కర్నూల్ నుండి వచ్చిన కార్యకర్తలతో పాటు స్థానిక నాయకుల సహకారంతో ఇల్లు ఇల్లు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు. ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా పాలన నిర్వహించి పారదర్శకత. నిరూపించుకుంటున్నారని మీరంతా ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. 10 ఏళ్ల. పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిటో మీకందరికీ తెలుసు అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం 2 యూనిట్ల ఉచిత విద్యుత్తు రెండు లక్షల రుణమాఫీ సన్న వడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు నోములు చేసి ప్రజా ప్రభుత్వం అన్ని నిరూపించుకున్నాం అన్నారు. మరో మూడు సంవత్సరాలలో ఎవరు ఊహించుకోలేనంత అభివృద్ధి జరుగుతుందని వారికి చెప్పారు. యువ నాయకుడు మృదుస్వభావి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక ఓటుతో గెలిపించగలరని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు రమణారావు, నగేష్ మాజీ కౌన్సిలర్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం : ఐసిడిఎస్



**వీపనగండ్ల, నవంబర్ 5(జనం సాక్షి)** బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే బాలికల హక్కులను పరిరక్షించిన వారమవుతామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సోని అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాల సమాచారాన్ని దాచిపెట్టడం వల్ల మైనర్ బాలికల జీవితాన్ని ఆపదలో పడవేసిన వారమవుతా మని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమాచారం తెలిసిన వెంటనే సంబం ధిత అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రాప్ అవుట్ అయిన బాలికలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన బాధ్యత అంగన్వాడీ ఉపద్యాయులదేనని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల్లో తక్కువ బరువు ఉన్న వారిని గుర్తించి వారు శారీరకంగా మానసి కంగా ఎదిగేందుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించి ప్రభుత్వం అంది స్తున్న పలు రకాల పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అంది వ్వాలని ఆమె అంగన్వాడి ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమ ంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణభాయ్ సువర్ణ,కమల,మహేశ్వరి,ఎల్లమ్మ,పంచాయతీ వర్కర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– చైర్మన్ గజేందర్ రెడ్డి**

**మానవపాడు, నవంబర్ 04 (జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఏవో అనిత, పీఏసీఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి అన్నారు. ఉండవల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు ఉత్పత్తి దారుల సంస్థపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి, ఏవో అనిత మాట్లాడుతూ..750 మంది రైతులు యూనిటీగా ఏర్పడి ఒక్కొకరు రూ.2000 చొప్పున రూ.15 లక్షల సెర్ఫ్ పెట్టాలి. కేంద్ర ప్రభుత్వం రైతు సెర్ఫ్ సమానంగా సంస్థ రూ.15 లక్షల ఈక్విటీ గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు యూనిటీలోని రూ. 15 లక్షలు కేంద్ర ప్రభుత్వం రూ. 15లక్షలు మొత్తం రూ.30 లక్షల రూపా యలతో హార్వెస్టర్ మిసిన్,రైతు పనిముట్లు ఇతర వ్యాపారాలు చేసుకోవచ్చని రైతులుకు సూచించారు. ఇందులో సభ్యులుగా ఉన్న రైతులకు ఎరువులు, విత్తనాలు, పనిముట్లు కొనుగోలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. దేశంలో 10వేల ఎఫ్‌పిఓ కమిటీలు ఉండగా.. తెలంగాణలో 310 ఎంపిక చేయడం జరిగిందని అందులో గద్వాల జిల్లా లో ఐదు పీఏసిఎస్ సొసైటీ సంఘాలు కలుగోట్ల, అలంపూర్, మానోపాడ్, ధరూర్, గద్వాల ఎంపిక కావడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీనియర్ అధికారి యశోద, డైరెక్టర్లు,రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తహసిల్దార్‌కు వినతి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు - కుర్మిద్దె యాదగిరి**



**వెల్దండ నవంబర్ 04 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల బీజేపి నాయకులు పంట నష్ట పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ఇటీవల కురి సిన భారీ వర్షాలకు వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నష్టపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయి ంది. తడిసిన ప్రతీ రైతు ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా వర్షానికి ఇల్లు కూలిపోయిన వారం దరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల బీజేపి పార్టీ అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి, జనరల్ సెక్రెటరీ రవి , విష్ణు గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు జూలూరు బాలస్వామి, పబ్బు చక్రవర్తి గౌడ్, శ్రీశైలం, వెంకటేష్, కొండల్, పెద్దయ్య, శ్రీకాంత్, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావును పరామర్శించిన కృష్ణ మండల బిఆర్ ఎస్ నాయకులు



**కృష్ణ, నవంబర్ 4 (జనం సాక్షి):** మాజీ మంత్రి హరీష్ రావును మంగళవారం కృష్ణ మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్ పిటిసి తనయుడు గురుజాల్ శివరాజ్ పాటిల్ పరామర్శించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్య నారాయణ ఇటీవలే మరణించిన సందర్భంగా హైద్రాబాద్‌లో వారి నివాసంలో కృష్ణా మండల బిఆర్ఎస్ నాయకులు, చేగుంట మాజీ సర్పంచ్ శివప్ప, ముడుమాల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ, వర్కూరు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బసన్ గౌడ, గుడేబల్లూర్ బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వాకిటి సంతోష కుమార్,గోనిపాటి వేంకటేష్ , కున్సీ మ్యాకల్ భిమ్, నరేష్, తదితరులు, మర్యాద పూర్వకంగా కలిసి వారి తండ్రి చిత్ర పటానికి పుల మల వేసి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు నివాళ్ళు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. సత్యనారాయణ రావు తీరని లోటు అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గుండె నిబ్బరంతో ఉండాలన్నారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కార్యవర్గం



**శివ్వంపేట నవంబర్ 4 జనంసాక్షి :** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రైతుల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు అంతంగారి వెంకటేశం, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా కే. అశోక్ రెడ్డి, నరేందర్ లు, ప్రధాన కార్యదర్శి మామిడి నర్సారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల చంద్రశేఖర్, ముఖ్య సలదారుడిగా కొండ ఎల్లం యాదవ్, కార్యదర్శిలుగా బోయని రమేష్ యాదవ్, ఎసయ్యలు, కోశాధికారిగా కురుమ బేతయ్య అలాగే కార్యవర్గ సభ్యులుగా పరశుయాదవ్, కే. మహేష్ నాయక్ లను ఎన్నుకు న్నారు. ఈ కొత్త కార్యవర్గ సంఘం నాయకులు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నా రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర చైర్మన్

**పాపన్నపేట, నవంబర్ 4 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు శంకర్ శర్మ,సిబ్బంది ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.



# తన అనుమతి లేకుండా నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**తూప్రాన్ నవంబర్ 4 (జనం సాక్షి):**



తనకు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు తన అను మతి లేకుండా నిర్మాణం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తూప్రాన్‌కు చెందిన షేక్ మా బి తూప్రాన్ తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు 80 గజములు స్థలాన్ని ఇంటి నిర్మాణంకు 1996లో పట్టా ఇచ్చారని అట్టి స్థలంలో తాను రెండు రూములు నిర్మించుకున్నానని రూములు శిథిలావస్థకు చేరడంతో అనారోగ్య కారణాలతో తాను వేరే ఇంట్లో ఉంటున్నానని తెలిపారు. తాను ఇంట్లో ఉండకపోవడంతో శిథిల వస్తకు చేరుకున్నారని తన అనుమతి లేకుండ తూప్రాన్‌కు చెందిన వెంకట సాయి బోర్ వెల్ రియల్ ఎస్టేట్ చెందిన కొందరు వ్యక్తులు స్థలంలో మూడు షటర్లు నిర్మాణం చేసుకున్నారని తన ప్లాట్లులో ఎందుకు నిర్మించుకున్నారని అడిగితే నన్నే బెదిరిస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు తూప్రాన్ తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ స్థలంలో వెంకట శ్రీ వెంకట సాయి బోర్వెల్ రియల్ ఎస్టేట్ పేరుతో మూడు షట్టర్లు నిర్మించారని స్థలము చట్ట పరంగా తన స్థలమని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పైతహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి స్పందిస్తూ .సర్వే చేయాలంటూ ఆర్ఐకి సర్వేయర్‌కు తెలిపారు. వారు ఈరోజు ఆమె ప్లాటు పత్రాలతో మోకా పైకి వెళ్లి సర్వే చేశారు. సర్వే రిపోర్ట్ తాసిల్దార్‌కు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కృష్ణ, నవంబర్ 4 (జనం సాక్షి):**



జిల్లా ఎస్పీ డాక్టర్ వినిత్ ఆదేశాలు మేరకు కృష్ణ మండలం కున్సీ గ్రామంలో బెల్ట్ షాప్ దుకాణంలో అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న సమయంలో, కృష్ణా పోలీసులు మద్యం బాటిళ్లు, మొత్తం, 44 మద్యం బాటిళ్లు ఎస్ఐ ఆధ్వర్యంలో సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్నాట్లైతె, పోలీస్ సిబ్బందులు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కౌడిపల్లి నవంబర్ 4, (జనంసాక్షి) :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆశ్రమ పాఠశాల కౌడిపల్లిని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. తల్లి తండులతో సమావేశం నిర్వహిం చాలన్నారు. విద్యార్థులకు మాంసహారం, చికెన్ పెట్టడం లేదని చెప్పారని, ప్రభు త్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్‌తో పాటు డిఈఓ రాధకిషన్, బిడబ్ల్యుఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డిఆర్‌డి ఏపిడి శ్రీనివాస రావు, తహసిల్దార్ కృష్ణ, ఎంఈఓ బాలరాజ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నచిన్నం రెడ్డి, వార్డెన్ జయరాజ్, తదితరులు ఉన్నారు.



# ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రశ్మితారెడ్డికి బంగారు పతకం

**నంగునూరు, నవంబర్ 4 (జనం సాక్షి)**







పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో 17 సంవత్సరాల లోపు ఆర్చరీ బాలికల విభాగ ంలో సిద్ధిపేటకు చెందిన చిరుకోటి రశ్మితారెడ్డి బంగారు పథకాన్ని సాధించింది. మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమ వారం జరిగిన ఇండియన్ రౌండ్‌లో ప్రతిభను కనబర్చి ప్రథమ స్థానంతో రశ్మితారెడ్డి బంగారు పథకం సాధించింది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యం లో మండల, జిల్లా, ఉమ్మడి జిల్లా, జోనల్ స్థాయిల్లో నిర్వహించిన 17 సంవ త్సరాలలో బాలికల విభాగంలో ఆర్చరీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. రాష్ట్రంలోని 33 జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులకు సోమవారం మహబూబాబాద్ లో ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన రశ్మితారెడ్డి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 10వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మితా రెడ్డి గత సంవత్సరం జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. గత సంవత్సరం సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో గత సంవత్సరం ఈ పోటీలు జరిగాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొ న్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి ఆర్చరీలో ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మితా రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వా హకులు ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లా పక్షాన రశ్మితా రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది. గత సంవత్సరం రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 పోటీలలో స్టేట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో రశ్మితా రెడ్డి సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. సీఎం కప్-2024లో భాగంగా సిద్దిపేట జిల్లాలో గ్రామ మండల జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభను కనబరిచిన ఈ చిన్నారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యం లో 2024 డిసెంబర్ 31 నుంచి 2025 జనవరి 1వ తేదీ వరకు ఖమ్మం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్-2024 కోసం స్టేట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో చక్కటి ప్రతిభను కన బరిచిన రశ్మితా రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించింది.

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..**

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కా పూర్‌కు చెందిన చిరుకోటి నరేందర్ రెడ్డి, లాస్య దంపతుల కుమార్తె రశ్మితా రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. వృత్తిరీత్యా హెూం గార్డు అయిన చిరుకోటి నరేందర్ రెడ్డి ప్రస్తుతం హెూంగార్డ్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. వృత్తిరీత్యా సిద్దిపేటలో ఉంటున్న నరేందర్ రెడ్డి,లాస్య దంపతులు తమ కూతురు రశ్మితా రెడ్డికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి, ప్రోత్సహించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మెరీడియన్ పాఠశాలలో చదువుతున్నప్పుడే క్రీడల్లో ప్రతిభను కనబరిచింది. దీంతో నాలుగో తరగతి చదువుతున్న ప్పుడు తెలంగాణ క్రీడా పాఠశాల ఎంపికకు జరిగిన పోటీ పరీక్ష రాయించారు. క్రీడా పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షలో రశ్మితా రెడ్డి చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలలో సీటు సాధించింది. ఐదో తరగతిలో క్రీడా పాఠశాలలో చేరిన రశ్మితా రెడ్డి తనకు ఆసక్తి కలిగిన ఆర్చరీ క్రీడలో శిక్షణ పొందుతూ చదువు తోంది. ఈ సందర్భంగా రశ్మితా రెడ్డి మాట్లాడుతూ ఆర్చరీ క్రీడలో మరిన్ని పథకాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పొందేందుకు కృషి చేస్తానని తెలిపింది. తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన రశ్మితారెడ్డిని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ అభినందించారు. రశ్మితా రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

**– ఎమ్మెల్యే విజయుడు**

**మానవపాడు, నవంబర్ 4 (జనం సాక్షి) :** అలంపూరు మండల పరిధిలోని క్యాతురులో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు లేకుంటే సమాజానికి ఆహారం ఉండదని, అందువల్ల ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా సానుకూలంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించాలని ఎమ్మెల్యే విజయుడు రైతులకు సూచించారు. మంగళవారం క్యాతూరు సింగిల్ విండో చైర్మన్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని, అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు అమ్ముకొని లబ్ధి చేకూరాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సంకల్పించిందని చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాఘవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బేక్కేసుల శ్రీకాంత్, మాజీ జడ్పీటిసి మద్దిలేటి, ఉట్కూర్ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ నర్సన్ గౌడ్, బైరాపురం రమణ, మాజీ ఎంపిటిసి ధనుంజయ్, క్యాతూరు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బింపోగు నరేంద్ర పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

**- రూరల్ ఎస్సై రాముడు**

**నారాయణపేట నవంబర్ 4(జనం సాక్షి):**

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై రాముడు తెలిపారు.అశోక్, సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులు పిలిగుండు తండా నుండి లింగంపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లింగం పల్లి శివారులో 2 ట్రాక్టర్ లను పట్టుకొవడం జరిగిందని తెలిపారు. అలాగే బొమ్మన్ పాడు నుండి కోటకొండ కు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఒక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాముడు మాట్లాడుతూ నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ లేకుండా ఆక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



